రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

కొర్రెములవాసికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

మంజూరైన చెక్కును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 9, ప్రభాత వార్త: ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామానికి చెందిన కొప్పుల బుచ్చమ్మకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల రూపాయల చెక్కును ఆదివారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి బాధి త కుటుంబ సభ్యులకు అందజేసినట్లు మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు బైనగారి నాగరాజు తెలిపారు. బుచ్చమ్మ అనారోగానికి గురికాగా చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆస్పత్రిలో చేరింది. సదరు బాధితురాలికి ఆస్పత్రిలో అయిన ఖర్చుల నిమిత్తం మంజూరైన చెక్కును బుచ్చమ్మ కుటుంబ సభ్యుడు అయిన శంకర్‌కు అందజేసినట్లు బీఆర్ఎస్ నాయకుడు తెలిపారు. మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం టు నాగరాజుతో పాటు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గ్యార రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్రీ ఆనం ద్, తరుణి మహేంద్రచారి, కోళ్ల యాదగిరి తదితరులున్నారు.

సమ్మక్క సారక్క గద్దెల వద్ద మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే

మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే

శంషాబాద్ ఏప్రిల్ 9,ప్రభాతవార్త : సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మొక్కు తీర్చుకున్నారు.ఆయన కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆదివా రం ఉదయం నివాస గృహం నుండి బయలుదేరారు.సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద అమ్మవారిని దర్శిం చుకుని నల్ల బంగారం బెల్లంతో తూ కం వేసి అమ్మవారికి సమర్పించారు.ఆయనతో పాటు శంషా బాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి, జడ్పిటిసి నీరటి తన్వీరాజు ముదిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,డిసిఎంఎస్ డైరెక్టర్ సతీష్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి పార్టీ నాయకులు బైరమోని మల్లేష్ ముదిరాజ్,చేవెళ్ల ప్రసాద్,కొమ్ము గోపాల్,హామిదుల్లా నగర్ సర్పంచ్ పట్టెల సతీష్ యాదవ్,కవ్వగూడ సర్పంచ్ దేవరకొండ రమేష్‌యా దవ్, మంచర్ల మోహన్ రావు, సమ్మక్క సారలమ్మను దర్శించుకున్నారు.

సర్దార్ పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలి

- అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు
- 46 వేలమంది గీతకార్మికులకు ఫించన్లు
మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణలో మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి రమేశ్ (మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్)

ఘట్‌కేసర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: ప్రకృతి సిద్దంగా తాటిచెట్టు నుంచి వచ్చే కల్లు, నీరాకు ప్రాధాన్యత ఉందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బైపాస్‌చౌరస్తాలో ఘట్‌కేసర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేశ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రులను, గౌడ సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. అంతకు ముందు శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ విచ్చేసి పాపన్నకు నివాళులు అర్పించి వెళ్లారు. కార్యక్రమం అనంతరం మాజీ హోం శాఖ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్, భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్‌లు విచ్చేసి పాపన్న విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈస ందర్భంగా మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పాపన్న చరిత్రను కేంబ్రిడ్జీ పుస్తకాలలో గుర్తించారని గత పాలకులు నిర్లక్ష్యం చేశారని రాష్ట్ర ప్రభుత్వం జయంతి, వర్ధంతిలను అధికారి కంగా నిర్వహిస్తుందన్నారు. మొగల్ చక్రవర్తుల ఆరాచకాలను ఎదురించి పాపన్న గొల్కొండ, వరంగల్ కోటలను పాలించారని గుర్తు చేశారు. ఆరోగ్యకరమైన తాటి నీరాను 16 వైన్‌లలో కలుపు తారని హైదరాబాద్ టాంక్‌బండ్ వద్ద విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గీత వృత్తిని పన్ను నుంచి మినహాయించామని నగరంలో కల్లు కంపౌండ్‌లు తెరచి ఉపాధి కల్పించామని, గౌడ కులస్థులకు రాష్ట్రంలో 400 మద్యం దుకాణాలను కేటాయించామని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పతు పథకాలను అమలు చేస్తుందని గౌడ నాయకులు, మద్యం వ్యాపారులు పేదలకు సేవలు అందించి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. రాష్ట్రంలో 46,000 మంది గీత కార్మికులకు ఆసరా పథకంలో రూ.2,016లు పింఛన్లు అందిస్తున్నామని పేర్కొ న్నారు. కుమ్మరి, కమ్మరి, చాకలి, గౌడ, ముదిరాజ్, యాదవ, మంగళి కులాల సంక్షేమానికి అందిస్తున్న పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వివరించారు. గ్రామాల్లో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాలతో పాటు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య విగ్రహాల ను ఏర్పాటు చేసి చౌరస్తాలకు పేరు పెట్టాలని సూచించారు. ఘట్‌కే సర్ మున్సిపల్ యంనపేట్ చౌరస్తాను ఇకమీదగా పాపన్న చౌర స్తాగా నామకరం చేస్తున్నామని మంత్రి మల్లారెడ్డి సభలో ప్రకటిం చారు. ఏపీ గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేశ్ మాట్లాడుతూ గౌడ కులస్థులు ఐక్యంగా ఉండి సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కల్లుగీత సంఘాల సమన్వయకమిటి అధ్యక్షులు బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయక సమితి కన్వీనర్ ఐలి వెంకన్నగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్‌గౌడ్, రాష్ట్ర గౌడ హస్టల్ అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌గౌడ్, సినీహిరో-నిర్మాత పంజాల జైహింద్‌గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బోడుప్పల్, పీర్జాదీగూడ ఉపమేయర్లు కొత్త లక్ష్మిరవిగౌడ్, కుర్ర శివకుమార్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, బిఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మిప్రసన్నగౌడ్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు డొంకెన బిక్షపతిగౌడ్, మాజీ ఎంపిపిలు బండారి దాసుగౌడ్, బొడిగె రాందాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీలు మంద సంజీవరెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపిపి కొత్త చ క్రపాణిగౌడ్, సోసైటీ మాజీ చైర్మన్లు సార శ్రీనివాస్‌గౌడ్, గొంగళ్ల స్వామి కురుమ, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, బండారి వసంత, బాలగోని వెంకటేశ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యురాలు పల్లె అరుణ , సర్పంచుల సంఘం అధ్యక్షులు ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు వేముల సంజీవగౌడ్, వేణుగౌడ్, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మదనగిరి సురేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులు లగ్గోని రమేశ్‌గౌడ్, కార్యదర్శి అబ్బగౌని బాలకృష్ణ, డైరక్టర్లు బండ్లగూడెం కిషోర్‌గౌడ్, బండారి జగదీష్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, బీగూడెం పాండుగౌడ్, సభ్యులు దేశం మల్లేశ్‌గౌడ్, ఉట్కూరి అశోక్‌గౌడ్, అబ్బగౌని నాగరాజుగౌడ్, నాయకులు పంజాల శ్రావణ్‌గౌడ్, బండారి పట్టాబి, కాలేరు రామోజీ, గుండ్ల అంజనేయులు, మీసాల మల్లేశ్, అరుణ్‌కుమార్, మేకల దాసు, వెంకట్‌రావు, పోలగోని అంజయ్య గౌడ్, అభిమన్యగౌడ్, వేముల లక్ష్మయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బర్ల హరిశంకర్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ గౌడ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



సురక్షిత తాగునీటి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

జలమే .. జీవనాధారం

-సురక్షిత తాగునీటి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నందిగామ, ఏప్రిల్ 9,ప్రభాతవార్త : జలమే జీవనాధారమని,ప్రతినీటి చుక్కను పోదుపుగా వాడి నీటి వృద్ధాను అరికట్టాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు.ఆదివారం నంది గామ మండలం చాకలిధనిగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలోని ధన్‌సింగ్‌వంపు తండాలో నాట్కోట్రస్ట్ సహకారంతో నిర్మించిన సురక్షిత తాగునీటి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నాట్కో ట్రస్ట్ సేవలు అభినందనీయమని ప్రశంసించారు.అంతకు ముందు సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి,ఉప సర్పంచ్ విస్లావత్ రాణి,ఎఎంసి డైరెక్టర్ గోపాల్ నాయక్,వార్డు సభ్యులు జెట్టావత్ శ్రీను నాయక్, గణేష్ నాయక్,లింబ్యానాయక్,రూపీ మహేందర్,రవీందర్ నాయక్,పన్నీచందర్,నాట్కో ప్రతిని ధులు,ప్రసాద్,రాంబాబు,నాయకులు కిషన్ నాయక్,తులసిరాం,విజయ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

తట్టెపల్లిని మండలంగా ప్రకటించేవరకు ఉద్యమం

మండల సాధన సమితి సభ్యులు శంకర్, గోపాల్, ప్రభుకుమార్

దీక్షలో పాల్గొన్న మండల సాధన సమితి సభ్యులు

పెద్దేముల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు తమ ఉద్యమం ఆగదని మండల సాధన సమితి సభ్యులు శంకర్,గోపాల్, ప్రభుకుమార్ అన్నారు. పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి చౌరాస్తలో కొనసాగిస్తున్న రిలే నిరహార దీక్ష ఆదివారంతో 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్యంకు దూరంగా ఉన్న తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయాలని డిమాండ్ చేశారు. పెద్దేముల్, తాండూరుకు చదువుకోవడానికి, ఆసుపత్రికి పోవడానికి ఎంతో వ్యయప్రయాసాలకు గురువుతున్నామని అన్నారు. గిరిజనులు సుమారు 80 శాతము ఉన్న ప్రాంతం తట్టెపల్లి ప్రాంతమని, అందుకు మండల కేంద్రంగా తప్పనిసరి చేయవల సిందేనని తేల్చిచెప్పారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు రిలే నిరహార దీక్షను కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, గోపాల్, నారాయన్‌గౌడ్, అంజప్ప,జగన్, బాబుసింగ్, శివరాం, గేమ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మనందరిది ఆత్మీయ పేగుబంధం

కేంద్రం తీరుతో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకం
ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఆత్మీ సమ్మేళనలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్న ఎమ్మెల్యే నాయకులు, ప్రజలు

నందిగామ, ఏప్రిల్ 9,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రసాధనలో భాగంగా సడక్ బంద్, సాగరహారం సకలజనుల సమ్మెతో తెగించి పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కేసిఆర్ పాలనే నమ్మకమన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో భవిష్యత్తులో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారనుందన్నారు. తెలంగాణ తమ కుటుంబమని అందరూ తమ పేగు బంధమని అభివర్ణించారు. తమ కుటుంబ బలగంలో ఎవరికి ఏ ఆపదవచ్చినా అణుక్షణం ఇంటిముందు వాలుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, పార్లమెంట్ సభ్యులు మన్నెశ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం ఖోరం అధ్యక్షుడు జిల్లెల వెంకట్‌రెడ్డి, జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్, ఎంపిపి ఎం.ప్రియాక, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, మాజీ ఎఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, చేగూరు సింగ్‌విందో చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ ఎం.విఠల్, నందిగామ చైర్మన్ రాజగోపాల్, సర్పంచులు జట్టకుమార్, జటావత్‌రాజునాయక్, నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల అష్టకష్టాలు !

స్వంత భవనాలు, మరుగుదొడ్లు లేక అవస్థలు
విద్యుత్ సౌకర్యం లేక వేడిమికి తల్లడిల్లుతున్న చిన్నారులు

ఇందూరులో అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

పెద్దేముల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలంలోని 37 గ్రామపంచాయతీలకు గాను 59 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో పెద్దేముల్, మంబాపూర్ రెండు సెక్టార్లుగా విభజించి అందుకు ఇద్దరు సూపర్‌వైజర్లను నియమించారు. అయితే మండలంలోని హన్మాపూర్, పెద్దేముల్-2, బండపల్లి,ఇందూరు, జైరాంతాండా, ఓలానాయక్‌తాండా, రచ్చకట్టతాండాలలో స్వంత భవనాలు లేక అద్దె ఇండ్లలో అంగన్‌వాడీ కేంద్రాలను కొనసాగిస్తున్నారు. ప్రతి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు, గర్భిణీలకు, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషిచేస్తోంది. అయితే అంగన్‌వాడీ కేంద్రాలను అద్దె ఇండ్లలో కొనసాగించడం వల్ల ఇబ్బందులు తప్పడంలేదు. అందులో కొన్ని పూరాతన ఇండ్లు కావడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందోనని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 59 అంగన్‌వాడీ కేంద్రాలకు గాను 52 భవనాలను ప్రభుత్వం ద్వారా నిర్మించిన వాటిలో విద్యుత్ సౌకర్యం లేక అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేసవిలో వేడిమి భరించక చిన్నారులు తల్లడిల్లి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ప్రభుత్వం ద్వారా నూతనంగా నిర్మించిన భవనాలలో మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్నారు. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రమే మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందిస్తున్నారని, మిగతా వాటికి తాగునీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న అడిగే నాథుడేలేకుండా పోయారని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం ద్వారా నూతనంగా నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రస్తుత కాలంలో విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం లేక పోవడంతో పలువురు ఆశ్యర్యం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి అంగన్ వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు, కనీసం గ్రామపంచాయతీ ద్వారానైనా విద్యుత్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే కాంగ్రెస్, బిజెపిల ఉద్దేశం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం చేస్తు న్న అభివృద్ధిని చూసి బిజెపి,కాంగ్రెస్‌లు ఓర్వలేక బద్నాం చేస్తున్నాయని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.మంచాల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మంచాల మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు క్యామమ ల్లేష్‌లు పాల్గొన్నారు.ముందుగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన గణేష్‌కు రెండు నిమిషాల మౌనం పాటించారు.ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిది ఏమిలేక అబద్దాల ప్రచారానికి పరిమిత మయ్యా రని అన్నారు.బిజెపి,కాంగ్రెస్ నాయకులు పార్టీని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు,వాటిని తిప్పి కొట్టడానికి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు సిద్ధంగా ఉండాలని చెప్పారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు ధైర్యంగా వివరించాలని నాయకులకు, కార్యకర్త లకు సూచించారు.గ్రామాల్లో ఎంపిటిసిలు,సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రజల కు అందుబాటులో ఉండాలని సలహచేశారు.మండలంలోని రంగాపూర్‌లోని అబ్జర్వే టరి సమీపంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపా ధనలు పంపించామని చెప్పారు. రాష్ట్ర నాయకులు క్యామమల్లేష్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్త తంగా తీసుకెళ్ళాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సత్తు వెంకట రమణారెడ్డి,మూర్కెట్ కమిటి చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపిపి నర్మదా,మార్కెట్ కమిటీ మాజి చైర్మెన్ అంజిరెడ్డి,పిఎసిఎస్ చైర్మెన్ పు ల్లారెడ్డి, ప్రదాన కార్యదర్శి బహుదూర్, వివిద గ్రామాల అధ్యక్షకార్యదర్శులు, నాయకులు,కార్యకర్తలు,వివిద అనుబంధ సంఘాల నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

యువతి దారుణ హత్య

ఘటనా స్థలంలో విచారణ చేపడుతున్న పోలీసులు

మేడ్చల్, ఏప్రిల్ 9. ప్రభాతవార్త ఃఇంట్లో ఓ యువతి దారుణ హత్యకు గురైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రం, మయూర్ బంజ్ జిల్లా, బాడ్‌బిల్లాలోని కైన్‌ఫూలియా ప్రాంతానికి చెందిన ధరిత్రి సింగ్ (22) అనే యువతి గత ఎనిమిది నెలల క్రితం జీవనోపాది కోసం వలస వచ్చి మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో నివాసముంటూ స్థానిక విల్లో స్ప్రింగ్ హోటల్‌లో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నది. కాగా ఆమె పని చేస్తున్న హటల్‌లో చాంద్ అనే వ్యక్తికి పరిచయం ఏర్పడి ప్రేమగా మారి అక్రమ సంబందానికి దారితీసింది. ఈ క్రమంలో ఆ యువతి గర్భవతిగా దాల్చగా, ఈ విషయం చాంద్‌తో పాటు అతని ఇంట్లో కూడ తెలిసింది. అప్పటికే భార్యతో పాటు ఓ కొడుకు ఉన్న చాంద్ ఇంట్లో గొడవలు మొదలయ్యాయి. కాగా ఆదివారం మద్యాహ్నం ధరిత్రి ఉంటున్న ఇంట్లో ఆమె రెండు చేతులు కట్టివేసి టవల్‌తో గొంతు నులుమి చంపినట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారించి క్లూస్ టీం, డాగ్ స్కాడ్‌తో వివరాలు సేకరించారు. ఈ ఘటనలో చాంద్‌తో పాటు అతని కుటుంబీకులపై అనుమానం వ్యక్తం చేస్తూ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ధరిత్ర తన ఫోన్‌లో చివరి కాల్ చాంద్‌తోనే మాట్లాడినట్లు పోలీసులు నిర్ధారించారు. అదే విదంగా ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ఇద్దరు గుర్తు తెలియని (ఓ యువకుడు, ఓ యువతి) వ్యక్తులు ఆమె ఇంటి వద్ద తిరిగినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు స్థానికులు పేర్కొన్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

దుగ్గాపూర్‌లో నూతనంగా నిర్మించిన భవనంలో మరుగుదొడ్డి లేని దృశ్యం

అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న
అరుణ్‌కుమార్, సురేశ్‌నాయక్ తదితరులు

ప్రపంచంలో అగ్రగామి భారత రాజ్యాంగం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాల ను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 103వ వారం నిత్య పూలమాళ కార్యక్ర మం నిర్వహించారు. పోచారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సురేశ్‌నా యక్, ఉపాధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, తౌర్యనాయక్, కార్యదర్శి మల్లే శ్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పిం చారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో భారత రాజ్యాంగపీఠికపై నాయకులు, పీబీఐ సభ్యులు ప్రమాణం చేశారు. ఏప్రిల్ 5న మాజీ ఉపప్రదాని స్వర్గీయ బాబు జగ్‌జీవన్‌రాం 115వ జయంతిని పురస్కరిం చుకొని ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగాన్ని అనుసరించి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని ఆయన సూచించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే రిజర్వేషన్ల దా ్వరా అట్టడుగు వర్గాల ప్రజలకు పదవులు సిద్దిస్తున్నాయని ఆయన ఆశయసాధనలకు కృషి చేయా లన్నారు. పౌరుని నైతిక అభివృద్ధి దేశ నిజమైన అభివృద్ధి అని అంబేద్కర్ మాటలను భరత్ సూక్తిగా చెప్పారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువ జన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివా స్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు కె.నర్సింగ్‌రావు, నాయకులు మీసాల రాజేశ్‌కుమార్, రావుల శ్రీకాంత్, యాదగిరి, సాయిరాజ్‌నాయక్, చిలక మారి గణేశ్, నారాయణ, పరందాస్, జాంనాయక్, అర్జున్, లింగం, వెంకటేశ్వరరావు, కృష్ణంరాజు, మహిపాల్, గణేశ్‌గౌడ్, జంగయ్య, ఆనంద్, విష్ణు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్తు సమస్యలు పరిష్కారం

వికారాబాద్‌లోని 3వ, 15వ వార్డులో విద్యుత్తు
తీగలను సరిచేస్తున్న విద్యుత్తు అధికారులు

వికారాబాద్, ఏప్రిల్,09 ప్రభాతవార్త: ఎమ్మెల్యే గారి ఆదేశాలతో విద్యు త్తు సమస్యలు పరిష్కారంకు అధికారులు చర్యలు చేపట్యారు. వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఇటీవల మీతోనే నే ఁ కార్యక్ర మంలో భాగంగా వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు మరి యు 15వ వార్డులలో పర్యాటించారు,కౌన్సిలర్లు మరియు వార్డు ప్రజలు ఎమ్మెల్యే గారి దృష్టికి పలు విద్యుత్తు సమస్యలు తీసుకువచ్చారు,దీంతో ఎమ్మెల్యే వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ సమస్య లు పరిష్కారం చేయాలని ఆదేశించగా...ఆదివారం నాడు కాలనీలలో అవసరమైన చోట తన స్తంభాలు ఏర్పాటు చేసి ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగల ఁ సరిచేశారు,పెండింగ్‌లో ఉన్న పలు విద్యుత్ సమస్యల ఁ త్వరలోనే పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే గారి పర్యాటనతో విద్యుత్ సమస్యలు పరిష్కారం అయిందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు,

కొనసాగుతున్న సంతకాల సేకరణ

సంతకాలు సేకరిస్తున్న బీఎస్‌పి నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 09,(ప్రభాతవార్త): బిసి రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేస్తు బీఎస్‌పి మండల అధ్యక్షుడు అసంతయ్య ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రం కొనసాగుతుంది. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫిర్జాపూర్ గ్రామంలో సంతకాలు సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసిలకు 50శాతం రిజర్వేషన్లు పెం చాలని అన్నారు. రిజర్వేషన్ల పెంపు కోసం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. మల్లేష్, బాలయ్య, రాధకృష్ణ, సాయిలు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

తలకొండపల్లి ఏప్రిల్ 9,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఈ నెల 12 ఆవి ష్కరించినున్నారు.ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ లలిత జ్యోతయ్య సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,ఎస్సై వెంకటేష్ చేతుల మీదుగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ....దళిత బహుజనులు అధిక సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో కాకి కృష్ణ,పోతుగంటి కృష్ణ,వినోద్,శ్రీకాంత్,రాము,తిక్కల శివ ,బోదాస్,జంగయ్య,నిమ్మల శ్రీను,నరసింహ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

తలకొండపల్లి ఏప్రిల్ 9,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన వృద్ధురాలు బాలమణికి చెందిన నివాస గృహం శితిలావస్థకు చేరింది. అదే ఇంటి స్థానంలో నూతన గృహ నిర్మా ణ చేయుటకు గ్రామ సర్పంచ్ శ్రీశైలం తన వంతుగా 10 వేల రూపా యలను ఆర్థిక సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో రామస్వామి, శంకర్,రమేష్,బిక్షపతి,శ్రీను,అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో : మండల పరిధిలోని జూలపల్లిలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన గుమ్మడయ్య రాములమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణం నిమిత్తం సిమెంట్,ఇసుక,స్లాబ్,తదితర మెటీరియల్‌ను అందజేశారు. జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ రమేష్,శ్రీరాములు, మాజీ ఎంపిటిసి శ్రీను,రమేష్,శ్రీశైలం,మల్లేష్,కుమ్మరి శివ,తొమ్మిదిరేకుల శ్రీను,శివ,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచన విధానంతోనే దేశాభివృద్ధి

కట్టెల మల్లేశం

శంషాబాద్ ఏప్రిల్9,ప్రభాతవార్త : సర్వమానవ సమానత్వం అన్న అంబేద్కర్ ఆలోచన విధానంతోనే దేశం అభివృద్ధి పథాన పయనిస్తుందని అంబేద్కర్ ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం అన్నారు.ఆ సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జెడి.రమేష్ అధ్యక్షతన శంషాబాద్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన రాజ్యాంగ రక్షణ సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....అనేక కుల మతాల సంగమంతో లౌకిక దేశంగా వెలుగొందుతున్న భారతదేశంలో నేటికి అసమా నత వ్యవస్థ మనుషుల మధ్య చిచ్చు రగులుతునే ఉందన్నారు.కులం, మతం పేరుతో మనిషిని,చంపే దౌర్భాగ్యస్థితి వల్ల దేశం ఆల్లకల్లోలం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు అన్ని విధాలుగా రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలే దురాచారాలను పాటిస్తూ మానవ మనుగడకు ఆటంకంగా మారు తున్నాయి అన్నారు.తరాల నాటి అంతరాల ఆటవిక వ్యవస్థను తిరిగి నెలొల్పేందుకు ప్రయత్నిస్తున్న పాలక పక్షాలు స్వేచ్ఛ,సాంఘిక సమానత్వం, సోదర భావాన్ని పెంపొందించిన అతి గొప్ప భారత రాజ్యాంగం పై కుట్రలు చేయడం అవివేకం అన్నారు.అన్ని కులాల మహిళలతో పాటు బడుగు,బల హీన వర్గాల హక్కులు కాపాడే ఈ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కలిగి,ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలు పాలుపంచుకునే సమ సమాజం ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమానత్వాన్ని వ్యతిరేకించే శక్తులు వ్యక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ దిశగా సమాజాన్ని సన్నద్దం చేయడం కోసం అంబేద్కర్ ప్రజాసంఘం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజాసంఘం రాష్ట్రం

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఉపాధ్యక్షుడు వంగాల కొండల్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి బేగరి మహేష్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొవొల్ల విజయ కుమార్,రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం కార్యదర్శి పెద్దెటి జ్యోతి,దళిత సంక్షేమ సంఘం నాయకులు యాదయ్య,ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు జగన్,వికారాబాద్ జిల్లా నాయ కులు తలారి జగన్,తదితరులు పాల్గొన్నారు.

బాలును సన్మానిస్తున్న నాయకులు

పూలే జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా బాలు

తాండూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బడుగు బలహీన సామాజిక వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్‌గా ఇందూర్ కుర్వ బాలును నియమించారు. ఈ సందర్భంగా బాలు ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. పూలే ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు ఎల్లవేళల రుణపడి ఉం టానని అన్నారు. నియోజకవర్గంలో సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి కృ షి చేస్తానని చెప్పారు. బిసి ఐక్యతతో బిసిల రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని తెలిపారు. మరోవైపు కుర్వ బాలును పూలే జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించడంపై కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా స న్మానించారు. భాను, హరీష్, శ్రీశైలం, రామకృష్ణ, నరేష్‌గౌడ్, విజయ్ తదితరు లు పాల్గొన్నారు.

కట్టమైసమ్మ ఆలయంలో పూజలు

మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన శామీర్‌పేట పోలీస్
ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్‌ను సన్మానించి సత్కరించిన దృశ్యం

శామీర్‌పేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త

శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట మైసమ్మ ఆలయంలో శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ అమ్మవారిని ఆదివారం దర్శించుకుని పూజలు చేశారు. ఆదివారం శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆలయంలో చెరువు కమిటీ వారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి పూజారులు ఆశీస్సులు అందజేశారు. ఆలయ కమిటీ వారు సిఐ సుధీర్‌కుమార్‌ను సన్మానించి సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎస్ఐ రవికుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణ, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు.

ముదిరాజ్‌ల బలోపేతానికి మెపా కృషి

జిల్లా అధ్యక్షులు శేరి రామాంజనేయులు

నూతనంగా ఎన్నికైన మెపా కార్యవర్గం

పెద్దేముల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: ముదిరాజ్‌ల బలోపేతానికి మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) ఎంతో కృషిచేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శేరి రామాంజనేయులు అన్నారు. ఆదివారం తాండూరు మెపా కార్యాలయంలో మెపా నూతన కార్యావర్గాన్ని ఎన్నుకున్నారు. తాండూరు మండల అధ్యక్షులుగా చౌదరిపల్లి సుభాష్, ప్రధానకార్యదర్శి జెట్టురి శ్రీనివాస్, యాలాల్ మండల అధ్యక్షులుగా పల్లె మహేష్, ప్రధానా కార్యదర్శిగా పల్లె రవి, పెద్దేముల్ మండల అధ్యక్షులుగా బైండ్ల అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గంజి బండెప్ప, బషీరాబాద్ మండల అధ్యక్షులుగా మల్లప్ప ముదిరాజ్, ప్రదాన కార్యదర్శిగా సంకుర్ రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తు మెపా బలోపేతానికి తమవంతు కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర, జిల్లా,మండల నాయకులు విజయకుమార్, హన్మప్ప, దస్థయ్య, మో గులయ్య, వెంకటయ్య, కె.నర్సిములు, ఆశప్ప, కె.ఆంజ నేయులు, పి.ఆంజనే యులు. టీ.నర్సిములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ళు అరెస్టు

పెద్దేముల్,ఏప్రిల్ 9, ప్రభాతవార్త: ఆరుగురు పేకాటరాయుళ్ళను అరెస్టు చేసిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలంలోని కందనెల్లిలో పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానక పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ3200 స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రైల్వే సాధన సమితి సభ్యులకు మాజీ గ్రంథాలయ చైర్మెన్ మద్దతు

బషీరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: మండల కేంద్రంలో గత పది రోజులుగా రైల్వే సాధన సమితి సభ్యులు నిరసన కార్యాక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ మురళికిష్ణగౌడ్ నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మురళికిష్ణగౌడ్ మాట్లాడుతూ బషీరాబాద్ మండలం అభివృద్దికి ఆమడ దూరంలో ఉందని,తన చిన్ననాటి విద్యాభ్యాసం బషీరాబాద్‌లో జరిగిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు అభివృద్దిలో పెద్ద మార్పు కనిపించడంలేదని అన్నారు. బషీరాబాద్ నుంచి నిత్యం కార్మికులు, వ్యాపారస్థులు, విద్యార్థులు వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారని అన్నారు. నవాండ్గి మీదుగా హైద్రాబాద్, సికింద్రాబాద్ వైపు వెళ్ళె రైళ్ళను ఆపకపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలలో వెళ్ళడం ద్వారా ఆర్థిక భారం మోయడం జరుగుతుందని, పేద, మధ్య తరగతి కుటుంబాలకు భారంగా మారిందని తెలిపారు. రైల్వే సాధన సమితి సభ్యుల డిమాండ్ న్యాయబద్దమైందని అన్నారు. గతంలో తాము కూడా జిఎంకు, సంబందిత అధికారులకు వినతిపత్రాలను సమర్పించడం జరిగిందని అన్నారు. ప్రధానమంత్రి కార్యాక్రమంలో బిజిగా ఉండటం వల్ల చర్చించడం కాలేదని, త్వరలోనే మనందరం కలిసి జిఎం, సంబందిత అధికారులపై ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు.

మల్లికార్జున స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న శ్రీకాంత్ గౌడ్

గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

-ఎఎంసి కమిటీ డైరెక్టర్ అనేగోని శ్రీకాంత్ గౌడ్

శంషాబాద్ ఏప్రిల్9,ప్రభాతవార్త : శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామంలో ఆదివారం శ్రీ మల్లికార్జున స్వామి గొల్లకేతమ్మ కళ్యాణ మహత్సవం బోనాల పండుగ ,జాతరను ఘనంగా నిర్వహించారు. దుర్గం సుజాత బాలయ్య దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారు స్వామి కళ్యాణ్య న్ని జాతరను నిర్వహించారు.ఈ సందర్భంగా నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగోని శ్రీకాంత్ గౌడ్ భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.....గ్రామ ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు వ్యవసా యం ,పాడి పంటలు,వ్యాపార సంస్థలు అన్ని పెద్దగోల్కొండ గ్రామంలో బాగా అభివృద్ధి చెందాలని మల్లికార్జున స్వామిని గొల్ల కేతమ్మ తల్లిని మొక్కుకు న్నానని అనేగోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కామిని బాయి లక్ష్మయ్య,ఉప సర్పంచ్ ఆనెగోని స్వరూప నరసింహ గౌడ్ ,వార్డు సభ్యులు అమృత,శ్రావణి రెడ్డి,సాయిలమ్మ,నాయకులు అనగోని శ్రీధర్ గౌడ్,సి.హెచ్ శ్రీనివాస్,సహదేవ్ ముదిరాజ్,రాఘవేందర్ యాదవ్,కర్ణాకర్, ఆచారి, సాయి,కిరణ్,డి.రమేష్,నిరటి రవి,రాజేందర్ ,మరియు గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు,స్వామివారి భక్తులు,పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ 53వ ఆవిర్భావ దినోత్సవం,

చేవెళ్ల నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఉప్పరి మధు,

బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మొయినాబాద్, ఏప్రిల్ 09, ప్రభాతవార్త : మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామానికి చెందిన ఉప్పరి మధు చేవెళ్ల నియోజకవర్గ ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో ఘనంగా ఎన్ఎస్ యూఐ 53వ ఆవీర్భావ దినోత్సవాన్ని జరుపుతూ హైద్రాబాద్‌లో బైక్‌ర్యాలి నిర్వహించారు, ఈ సందర్భంగా ఉప్పరి మధు మాట్లాడుతూ తెలంగాణ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బలమూరి వెంకట్ నాయకత్వంలో ప్రతి ఒక్క విద్యార్థి పనిచేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు, ఎన్ఎస్‌యూఐ విరోచిత పోరాటాలతో విద్యార్థులకు ఎన్నోప్రయోజనాలు, ఎంతో మందికి లబ్దిచేకూరిందన్నారు, విద్యార్థుల జీవితాలను పనంగా పెట్టి వారి జీవితాలను అందకారంలోకి నెట్టబడిన ప్రతి సారి, ఎన్ఎస్‌యూఐ పోరాటాలతో వారి జీవితాలను వెలుగులోకి తీసుకురాబడ్డాయని గుర్తుచేశారు, ఎన్ఎస్‌యూఐ ఆవీర్భావదినోత్సవాన్ని హైద్రాబాద్‌లో బైక్‌రాలిని నిర్వహించామని, చేవెళ్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున విద్యార్థి నాయకులు ఈ ర్యాలీలో పాల్గో న్నారని అన్నారు, బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలాగటం అడుతుందని, త్వరలోనే ఎన్ఎస్‌యూఐ బీఆర్ఎస్ ప్రభుత్వానికి గట్టిగా విద్యార్థుల పవర్‌ఎంటో చూపించే రోజు దెగ్గరలోనే ఉందన్నారు, ఎన్ఎస్‌యూ ఐ విద్యార్థుల కోసం చేస్తున్న ఉద్యమాలకు మద్దతుగా ఇంకా వేల సంఖ్యలో విద్యార్థులు ఎన్ఎస్‌యూఐలో చేరాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా సెక్రెటరి కరుణాకర్ గౌడ్, అఖిల్ రెడ్డి, అసెంబ్లి వర్కింగ్ ప్రసిడెంట్ సుమన్, అసెంబ్లీ నాయకులు అజాస్, భాను, శాంసన్, రెవంత్, విఘ్నేష్, ఆనంద్ మరియు తధితరులు పాల్గోన్నారు,

జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాలు నిర్వహించాలి

వెంకటేశ్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వడ్డెరలను ఎస్‌టీల జాబితాలో చేర్చాలని రాష్ట్ర వడ్డ ర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శివరాత్రి వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 104వ వారం నిత్యపూ లమాళ కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా పీబీఐ సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి వెంకటేశ్, ఉపాధ్యక్షులు మాగాణి నర్సింగ్‌రావు, మున్సిపాలిటీ అధ్యక్షులు మక్కల మైసమ్మ, సలహాదారు మాగాణి శ్రీను, కార్యదర్శి మక్కల మహాంకాళీలు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావుపూలే 196వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పిం చారు. గ్రామాల్లో పూలే జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రజలు అనుసరించాలని అన్ని వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. అన్ని రంగాల్లో వెనుకబడిని వడ్డెరలను ఎస్‌టీలుగా గుర్తించి రిజర్వేషన్లు, సౌకర్యాలు కల్పించాలని వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. మనిషిని మహోన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దడం కేవలం ఒక విద్యతోనే సాధ్యమని జ్యోతిరావుపూలే మాటలను సచిన్ సూక్తిగా చెప్పారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు తోక బాలయ్య, ఆనంద్, సతీష్, మల్లేశ్, మల్లికార్జున్, గురుమూర్తి, రంజిత్, మైసమ్మ, మహేశ్, సుదర్శన్, నర్సింగ్‌రావు, మహేశ్, శ్రీశైలం, రమేశ్, దేవేందర్, నవీన్, సాయిలు పాల్గొన్నారు.

బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

బషీరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: బీసీ బాలికల హస్టల్లోని బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వార్డెన్ శశిరేఖ భర్త సపవత్ రవిపై బషీరాబాద్ పోలీసులు పోక్సో కేసునమోదు చేసినట్లు ఎస్ఐ విద్యాచరన్‌రెడ్డి తెలిపారు. పూర్తి వివరాల ప్రకారం.బషీరాబాద్ మండల కేంద్రంలోని బీసి బాలికల హస్ట ల్లో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న శశిరేఖ భర్త రవి బాలికల పట్ల కొద్ది రోజు లుగా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు బాలికలు బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా వారు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

షాబాద్‌లో వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

షాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : మోడి హటావో దేశం బచావో ఇంటింటికి సీపీఐ కార్యక్రమం ఏప్రిల్ 14నుండి మే 15వరకు జరిగే సీపీఐ పాదయాత్రలను విజయవంతం చేయాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఈకార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను షాబాద్ మండల కేంద్రంలో పార్టీ మండల కార్యదర్శి నక్కలు జంగయ్య ఇతర సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.... నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాడని, కార్పోరేట్ సంస్థలకు పెద్దపీట వేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నాడని మండిపడ్డారు. భారతదేశ నల్లధనాన్ని విదేశీ బ్యాంకులలో పెట్టుకుని అనుభవిస్తున్న వారి నుండి నల్లధనాన్ని తెచ్చి భారతదేశ అభివృద్దికి ఉపయోగ ఇస్తానని మోడీ, నల్లధనాన్ని తేలేకపోయి తెల్ల మొహం వేశాడని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి, కార్పోరేట్ సంస్థలకు వ్యవసాయాన్ని అప్పజెప్పే కుట్ర చేస్తున్నాడన్నారు. ఏప్రిల్ 14నుండి జరిగే ఇంటింటికి సీపీఐ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి నక్కలి జంగయ్య, సహాయ కార్యదరి ్శ రుక్కయ్య, పార్టీ నాయకులు రాములు, శ్రీశైలం, పోచయ్య, నారాయణ, మధు, శేఖర్ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికులకు వారంతపు సెలవులు అమలు చేయాలి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్

శంకర్‌పల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :

మున్సిపల్ కార్మికులకు వారంతపు సెలవులు అమలు చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ తెలిపా రు. శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార

గుండ్లపోచంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బిజెపి నాయకులు

ప్రధానమంత్రి నరేంద్రమోడి చిత్రపటానికి పాభిషేకం

**మేడ్చల్, ఏప్రిల్ 9. ప్రభాతవార్త ఃఃః

4వ వార్డు గాంధీ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా : మన్నె క్రిషాంక్

4వ వార్డు గాంధీ కాలనీలో బస్తీ నిద్రలో పాల్గొన్న మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 4వ వార్డు పికెట్ గాంధీ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారా నికి నిరంతరం కృషిని చేస్తానని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ మన్నె క్రిషాంక్ హా మీ ఇచ్చారు. శనివారం రాత్రి గాంధీ కాలనీలో 3వ బస్తీనిద్ర కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ బస్తీ నిద్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గాంధీ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడంతో పాటు జె.ఎన్.ఎన్.యు.ఆర్ఎం ఇండ్లల్లో నివాసం ఉంటున్న 160 మంది లబ్ధిదారులకు విద్యుత్ మీటర్లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. రోజు విడిచి రోజు మంచినీరు సరఫరా అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. బస్తీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ కట్టమైసమ్మ ఆలయ కమాన్ నిర్మాణానికి తన సొంత నిధుల నుంచి లక్షల రూపాయలను చెక్కు రూపంలో విరాళంగా అందజేశారు. కంటోన్మెంట్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు రాజేందర్, నాయకులు ఇస్మయిల్, బి.ప్రభాకర్, కె.సాయి, డి.విజయ్, హరిబాబు, నర్సింగ్‌రావ్, మోని,రఘు తదితరులు పాల్గొన్నారు.

పండుగలు గొప్పగా జరుపుకునేందుకు ప్రభుత్వ సహకారం

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడ్‌పల్లిలో ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: తెలంగాణ పండుగలను గొప్పగా నిర్వహించుకుంటున్న ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సనత్ నగర్ నియోజ కవర్గానికి చెందిన ముస్లిం మైనార్టీలకు ఆదివారం మారేడ్‌పల్లిలోని మల్టీప ర్పస్ ఫంక్షన్ హాల్‌లో రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ పండుగలను ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్ధేశంతో పేద ముస్లింలకు నూతన దుస్తులను పంపిణీ చేస్తున్నామన్నారు. అదే విధం గా క్రిస్మస్, దసరా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామన్నారు. ముస్లింలకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ప్రతి ఏటా ఎల్బీస్టేడియంలో నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా మజీద్‌లు, గ్రేవ్ యార్డుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కురుమ హేమలత, కొలను లక్ష్మిబాల్‌రెడ్డి, మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, శేషకుమారి, ముస్లిం మైనార్టీ నేతలు ఖలీల్, యాసిన్, ఫహీమ్, నోమద్దిన్, అఫ్రఖ్, అఖీల్, అబ్బాస్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ ప్రార్థనలు

ప్రార్థనలు నిర్వహిస్తున్న మహిళలు

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈస్టర్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వెస్ట్‌జోన్‌లోని పలు ప్రధాన చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్టియన్ సోదరి, సోదరులు పెద్ద సంఖ్యలో ఈ ప్రార్థనల్లో పాల్గొని యేసుక్రీస్తు ప్రభువు సిలువ మరణాన్ని జయించి తిరిగి లేచిన సందర్భాన్ని ధ్యానించారు. కూకట్‌పల్లిలోని భాగ్యనగర్ సెంట్రల్ చర్చ్‌లో రిజరక్షన్ డే ప్రత్యేక ప్రార్థనలు రెవరెండ్ డాక్టర్ విప్పర్తి అధ్యతన జరిగాయి. జీసస్ సిలువపై మరణించి తిరిగి విజయుడై లేవడం ద్వారా సర్వమానవాళికి ముక్తిమార్గం ఏర్పాటయిందని తెలిపారు. బీసీసీ సంఘ సభ్యులు సతీష్ మంద్రు, రత్నమయ్య, ఇంజనీర్ ప్రసాద్, మార్త పురుషోత్తం, మేరీ ఎలిజబెత్, అర్తర్ పాలిన ఎడిత్, జాలీ సామ్, జిన్నీ సామ్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల డాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చివరిగా ఆత్మీ తల్లి నిర్మలమ్మ ప్రత్యేక సందేశంతో ఈస్టర్ వేడుకల్ని ముగించారు. విధాత యేసుక్రీస్తు ప్రభువు సిలువపై సర్వ మానవ పాపపరిహారార్థం ప్రాణత్యాగం చేసిన రోజు గుడ్‌ఫ్రైడే లేదా శుభ శుక్రవారం కాగా పునరుత్థానుడైన రోజున ఈస్టర్‌గా జరుపుకుంటామని డాక్టర్ విప్పర్తి తెలిపారు. చివరిగా ప్రేమ విందులో సభ్యులంతా పాల్గొన్నారు.

నగరానికే తలమానికంగా రంగానగర్ కాలనీ ఐలవ్ ఆర్ఎన్‌జిఆర్

రంగానగర్ కాలనీ ఐకాన్‌గా నిలిచిన ఐలవ్ ఆర్ఎన్‌జిఆర్ మోడల్‌ను ప్రారంభిస్తున్న తంగా లక్ష్మారెడ్డి, బండారు వరప్రసాద్‌గుప్తా

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కే చింతల్ డివిజన్‌లోని ఐలవ్ ఆర్ఎన్‌జిఆర్ పేరు తలమానికమని కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రంగానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన ఐ లవ్ ఆర్ఎన్‌జిఆర్ అనే కొత్తతరం లవ్‌సింబల్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా రంగానగర్ కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు బండారు వరప్రసాద్‌గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత కాలనీ బస్తీ పరిశుభ్రత, పచ్చదనంతో తమ సత్తాచాటుతూ ప్రభుత్వానికి కాలనీ వాసులకు ప్రత్యేక గుర్తింపుగా మారాలని సూచించారు. తానెప్పుడూ రంగానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక గుర్తింపు విధానాన్ని చూడలేదని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికే రంగానగర్ కాలనీ చూసి ఆదేబాటలో నడవాలని సూచించారు. రంగానగర్ సంక్షేమసంఘ అధ్యక్షులు బండారు వరప్రసాద్ మాట్లాడుతూ ఇదంతా కాలనీ వాసులందరి సహాయ, సహకారాలు, ప్రోత్సాహంతోనే ఏర్పాటు చేయడం సాధ్యమైందన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధి కోసం కృషి

కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రేమావతి పేట్,భువనేశ్వరీ కాలనీ ప్రజల సౌకర్యార్థం సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోర్,వాటర్ ట్యాంక్‌ను ఆదివారం డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సమస్యలను శాశ్వత పరిష్కారానికి అన్ని విధాల పాటు పడుతున్నానని తెలిపారు.సురేష్ ముదిరాష్, రఘు ముదిరాజ్,భవానీ దాస్,నారోత్తం రెడ్డి, మోహన్,టి.చిన్న, బబ్లూ, మురళీ సాగర్, తిరుపతమ్మ, చిరంజీవి,రాజు,భిక్షపతి,వెంకటేష్,పద్మ, సురేష్,విజయ్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

బిఆర్ అంబేడ్కర్‌కు జ్ఞానమాల

అల్వాల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాల వేసే కార్యక్రమం ఆదివారం జరిగింది. లోతుకుంటలోని అంబేడ్కర్ విగ్రహానికి బొల్లారం పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ జ్ఞాన మాలను వేశారు. ప్రతి ఆదివారం అంబేడ్కర్‌ను స్మరించుకుని గౌరవించు కోవడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర నూతన సచివాలయం వద్ద 125 అడుగులు అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో సీఎం కెసిఆర్‌కు పలువురు వక్తలు ధన్యవాదాలు చెప్పారు. సీనియర్ జర్నలిస్టు ఆశ శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జగదీష్ సిఎల్ యాదగిరి కెడి రమేష్ ఆశిష్ కళావతి కన్నయ్య ఓం ప్రకాష్ పటోళ్ళ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరకత లక్ష్మీ గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అల్వాల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: కానాజీగుడా మరకత లక్ష్మీ గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమ య్యాయి. మూడు రోజులు పాటు బ్రహ్మోత్సవాలు జరుగు తాయని ఆలయ వ్యవస్థాపకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. బ్రహ్మోత్సవాలు మొదటి రోజు స్వామి వారికి సుప్రభాత సేవ విశేష అభిషేకం కలశ స్థాపన చేశారు. ప్రత్యేక హోమాలు నిర్వహించడం జరిగింది. భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని సత్యనారాయణ శాస్త్రి కోరారు.

చలి వేంద్రం ప్రారంభం

చలి వేంద్రాన్ని ప్రారంభిస్తున్న కె.పి.విశాల్‌గౌడ్

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్9 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్‌లో అగాపే ప్రేయర్ హౌస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని యువ నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.పి.విశాల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర ్భంగా కె.పి.విశాల్‌గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన అగాపే ఫౌండేషన్ వారిని అభినందించారు.పేద ప్రజలకు మేలు చేసేందుకు తన వంతుసహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌రెడ్డి, వెంకటేష్, నాని, మణి, సతీష్ పాల్గొన్నారు.

హిందూ హృదయ సామ్రాట్ ఆలె నరేంద్ర

నివాళులు అర్పిస్తున్న బోనం ఊర్మిళ, రచ్చ శ్రీనివాస్, బోనం

చిక్కడపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: హిందూ హృదయ సామ్రాట్, తెలంగాణ ప్రజల గుండెల్లో కొలువైన వ్యక్తి మాజీ కేంద్రమంత్రి, టైగర్ ఆలె నరేంద్ర అని బీసీ, ఎస్సీ,ఎస్టీ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బోనం ఊర్మిళ అన్నారు. ఆదివారం టైగర్ నరేంద్ర వర్ధంతి సభ గాంధీనగర్‌లోని ఆంధ్రాకేఫ్ చౌరస్తా వద్ద, పద్మశాలి సంఘం గాంధీనగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్, వెంకటేశ్, కెప్టెన్ శ్రీనివాస్, బోనం బన్నీ, రఘునాథ్, సత్యనారాయణ, ఏనుగుల అనీల్ తదితరులు పాల్గొన్నారు. అణగారినవర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి నరేంద్ర అని అన్నారు.

విఖ్యాత పద్మశ్రీ శోభానాయుడు జయంత్యుత్సవాలు

చిక్కడపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: విఖ్యాత కూచిపూడి నాట్యగురువు పద్మశ్రీ డాక్టర్ శోభానాయుడు జయంత్యుత్సవ్ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో 13, 14 తేదీలలో నిర్వహించబోతున్నట్లు ఆమె శిష్యబృందం సభ్యులు తెలిపారు. డాక్టర్ శోభానాయుడు నాలుగు దశాబ్దాలకుపైగా వందల మందిని కూచిపూడి నాట్యకళలో శిక్షణ ఇచ్చారు. వారి శిష్యులు దేశవిదేశాల్లో స్థిరపడి నాట్యకళను వ్యాప్తి చేస్తున్నారు. శిష్యప్రతిష్య సంప్రదాయంగా వారి నాట్య ప్రదర్శన రెండు రోజుల పాటు జరుగుతాయి. తొలి రోజు ముఖ్యఅతిథిగా నాట్య గురువు పదమజారెడ్డి పాల్గొని మృదంగ కళాకారు డు పిఆర్‌సి.శర్మను సత్కరిస్తారు. నాట్యశాఖ ఆచార్యులు డాక్టర్ జొన్నలగడ్డ అనూరాధ పాల్గొంటారు.

ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

రంజాన్ కానుకులను పంపిణీ చేస్తున్న గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త : రంజాన్ మాసం పర్వ దినాన్ని పురస్కరించుకుని వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని రిక్షాపుల్లర్స్ కాలనీలో గల మసీదులో జగిరిన బట్టల పంపిణీ కార్యక్రమంలో హైదరనగర్ డివిజన్ కార్పోరేటర్ నార్నె శ్రీనివాస్ రావు, మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావులతో కలిసి ముస్లిం సోదర సోదరీమణులకు ఆదివారం ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ, ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమ ణులకు పండగను ధనిక, పేద బేధం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్ద మనసుతో బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తెహజీబ్ మరింతగా పరిఢమిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్, హరినాథ్, ఆంజనేయులు, బాబురావు, శ్రావణిరెడ్డి, లింగయ్య, కృష్ణ, ప్రవీణ్, రాధాభాయ్, భాస్కర్, ఇస్మాయిల్, యూసుఫ్, జహంగీర్, చంద్రయ్య, వెంకన్న, బాబు, నరసింహా, అంజయ్య, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను అందజేస్తున్న బీజేపి నాయకులు

ఇంటింటి బిజెపి కార్యక్రమం ప్రారంభం

జీడిమెట్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్‌నగర్ బస్తీలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటికి ఓబీసీ, గడప గడపకి బీజేపి కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు పత్తిరఘుబాబు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్.మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఓబీసి మోర్చా నిర్వహిస్తున్న కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతు న్న పథకాలు ప్రజలకు తెలిపే విధంగా ఇంటింటికి తిరు గుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు వివరిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు శ్రీనివా సరావు, బాలకృష్ణ, శేఖర్, గోపాల్ పాల్గొన్నారు.

బాచుపల్లిలో సీపీఐ మండల సమితి సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు

నిజాంపేట్, ఏప్రిల్9 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సీపీఐ మండల సమితి సమావేశం ఇంద్రన్న కాలనీలో ఆశీయాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ నాయకుల పిలుపు మేరకు బీజేపి హఠావో దేశ్‌కు బచావో కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఇంటింటికి సీపీఐ నినాదంతో అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తేదీన ప్రారంభిస్తామన్నారు. మే 14న ముగింపు సభను లక్ష మందితో పెద్ద ఎత్తున కొత్త గూడెంలో నిర్వహించనున్న ట్లు తెలిపారు. అదే విధంగా బాచుపల్లి మండలంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కార్యకర్తలకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎన్.కరుణాకర్ రెడ్డి, మల్లయ్య, డిల్లే శ్వర్‌రావు, సింధూరి, శివకుమార్, వరుణ్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్, దీపాంకర్ పాల్

చార్మినార్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని హైదరాబాద్ పార్లమెంట్ నియోజ కవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ అన్నారు. సీనియర్ బిఆర్ఎస్ నాయకులు,మాజీ ఘూన్సీ బజార్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు దీపాంకర్ పాల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘూన్సీ బజార్‌లోని గాయత్రి భవనంలో జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పుస్తె శ్రీ కాంత్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి చెందిందని తెలిపారు.సీనియర్ బిఆర్ఎస్ నాయకులు,మాజీ ఘూన్సీ బజార్ డివిజన్ అధ్యక్షులు దీపాంకర్‌పాల్ మాట్లాడుతూ తెలంగాణలో అమలవు తున్న సంక్షేమ పథకాలు దేశంలోని అనేక రాష్ట్రాలు కీర్తిస్తూ తమ రాష్ట్రాలలో అమలు చేసేందుకు పథక రచన చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయ కత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిం దని ఆయన తెలియజేశారు.ప్రభుత్వ పథకాలను ప్రజలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఘూన్సీ బజార్‌లో జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావటంతో నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఘూన్సీ బజార్‌లో బిఆర్ఎస్ బలోపేతం కోసం అందరం కలిసి కట్టుగా పాటు పడదామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మనీష్ అగర్వాల్, సునీల్ అగర్వాల్,పెండ్యాల లక్ష్మణరావు,గోపీగౌడ్‌తో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు,బెంగాల్ సమాజ్‌కు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్రలను స్కిల్డ్ ఎంప్లాయిస్‌గా గుర్తించి

కనీస వేతనంగా రూ.28వేల నిర్ణయించాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ ప్రభాతవార్త: ఆరోగ్యమిత్రలను స్కిల్డ్ ఎంప్లాయిస్‌గా గుర్తించి కనీస వేతనంగా రూ.28వేలతో వెంటనే క్యాడర్ మార్పు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యమిత్ర రాష్ట్ర సంఘం అధ్యక్షుడు గిరియాదయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశం లో పలు డిమాండ్లను ఆమోదించారు. కనీసవేతనాన్ని రూ.28వేలతో పాటు టిఏ, డిఏ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగభద్రత కల్పించి, షఫ్లింగ్ విధా నాన్ని రద్దు చేయాలని, పిహెచ్‌సి, ఆరోగ్యమిత్రలను తిరిగి పిహెచ్‌సిలోనే విధులు నిర్వహించేలా ఆదేశాలివ్వాలని, విధి నిర్వహణలో మరణించిన మిత్రలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జింఖానా గ్రౌండ్‌లో భారతదేశపు చేతి పనులు, వంటకాలు, సంస్కృతి వేడుక

బేగంపేట ఏప్రిల్ 9,ప్రభాతవార్త : దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలతో పాటు వివిధ దేశాల సంస్కృతి సంప్రదాయాలకు సంబం ధించిన ఉత్పత్తులకు సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ వేదిక కానుంది. సున్నితమైన స్వదేశీ తయారీ ఉత్పత్తులలో ఆప్లిక్ వర్క్,డ్రైప్లవర్స్, జ్యూట్‌కేన్, బ్రాస్ ఉత్పత్తులు, ఉడెన్, క్లేటాయ్స్, అర్జక్ బ్లాక్ ప్రింట్,బ్లూ ప్రింట్ పాటరీ,పాష్మినాషాల్,లక్కగాజులు,రాజస్తానీ ఆభరణాలు,పుల్కారీ లెదర్ ఉత్పత్తులు, పాటరీ, జ్యూట్ ఉత్పత్తుల వంటివి వీరు విక్రయి స్తారన్నారు. ద-మలాంగ్ హ్యూనర్ మహోత్సవ్‌ను సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో సోమవారం సాయంత్రం 6గంటల నుంచి అందు బాటులోకి తేనున్నట్లు మలాంగియా ఆర్ట్స్ మేనేజింగ్ డైరక్టర్ రిషీకుమార్ ఝా తెలియ జేసారు. ఆదివారం సాయంత్రం జింఖానా గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.హ్యూనర్ మహోత్స వ్‌లో 250 మందికి పైగా కళాకారులు,చేతి పనివాళ్లు 20 కి పైగా దేశాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి పాల్గొంటున్నారని ఆయన చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు అస్సాం,బీహార్,ఢిల్లీ, గోవా, గుజరాత్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ అండ్ కాశ్మీర్,జార్ఖాండ్, కర్నాటక, మధ్యప్రదేశ్, మణిపూర్, ఒడిషా, పుదుచ్చేరి, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలకు చెందిన వారు తమ సున్నిత మైన దేశీయ హ్యాండ్‌మేడ్ ఉత్పత్తులను ఈ మహోత్సవ్‌లో విక్రయించనున్నారని తెలిపారు.

సైకాలజిస్ట్‌లు తమ సత్తా చాటాలి: రాంచందర్ పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మోతుకూరి రాంచందర్

సైఫాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త: సంఘం నాయకత్వాన్ని మరింతగా మెరుగుపరుచుకుని సమాజానికి చెరువు కావాల్సిన అవసరం ఉందని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ సైకాలజిస్టులకు పిలుపునిచ్చారు. ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన రంగారెడ్డి, మెడ్చల్ జిల్లాల సైకాలజిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సైకాలజిస్టులు తమ సత్తాను చాటాల్సిన అవశ్యకత ఉందని, నైపుణ్యాన్ని పెంపొందించుకొని సమాజంలోని రుగ్మతల ను రూపుమాపడానికి ముందుండాలని పిలుపునిచ్చారు. సంఘటితంగా పోరాటం చేసినట్లయితే సైకాలజిస్టుల కౌన్సిల్ ఏర్పాటవుతుందన్నారు. ప్రతి సైకాలజిస్ట్ నాయకత్వ లక్షణాలతో ఒక శక్తిగా ఎదిగాలని ఇందుకుగాను సంఘానికి దిన చర్యలో భాగంగా కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. ఇది మీ ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. సమాజంలో పెట్రెగిపోతున్న విపరీత దోరణులపై వెంటనే ప్రతి సైకాలజిస్ట్ స్పందించాలని సూచించారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ వై.శివరామప్రసాద్, కార్యదర్శిగా దేదీప్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా అలియ పర్వీన్, కార్యదర్శిగా రాజు ఆచార్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

హనుమాన్ నగర్‌లో సహపంక్తి భోజనం

సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యనగర్ జిల్లా బిజెపి నాయకులు

చార్మినార్,ఏప్రిల్ 9 ప్రభాతవార్త : భారతీయ జనతా యువమోర్చ సేవా సామాజిక న్యాయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం భాగ్యనగర్ జిల్లా బిజెవైఎం అధ్యక్షులు శివచ ంద్ర గిరి ఆధ్వర్ యంలో గౌలిపుర డివిజన్‌లోని హనుమాన్‌నగర్ బస్తీలో సహపంక్తి భోజనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్.సురేందర్‌రెడ్డి, గౌలిపుర డివిజన్ కార్పొరేటర్ అలె.భాగ్యలక్ష్మీ,ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్, అధికార ప్రతినిధి వీరేందర్ యాదవ్,యాకుత్‌పుర నియోజకవర్